TELTEL/12233

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక




ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 79 మంగళవారం, జనవరి 14 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



- పెట్టుబడులకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం
- దేశంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం
- ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు
- ధీమా వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- జనవరి 16 నుంచి 22 వరకు సింగపూర్, దావోస్ లో సీఎం పర్యటన

## రాష్ట్రంలో పారిశ్రామిక విధానం

# అందరినీ ఆకర్షిస్తుంది

**హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తు ందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని అన్నారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీ లో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచ యం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమం త్రి అధికారులను ఆదేశించారు. జనవరి 20 నుంచి ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి తదితర అంశాలపై పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులతో వివరాలు 2లో

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

# తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. దేశంలో మరె క్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన



ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో వివరాలు 2లో

## భారత్‌లో పెరుగుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు



**న్యూఢిల్లీ,జనవరి 13:** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమం గా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ వివరాలు 2లో

## మరెక్కడా లేని విధంగా

# తెలంగాణ పథకాలు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి







## తెలుగు ప్రజలకు సిఎంల శుభాకాంక్షలు

- సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్



## జడ్ మోడ్ సొరంగాన్ని

# ప్రారంభించిన ప్రధాని మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ, జనవరి 13:** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయో గపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థ కు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ వివరాలు 2లో

## బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి

# కేటాయింపుల

- పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు



**న్యూఢిల్లీ,జనవరి 13:** ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమ ంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ. 6,000 నుంచి రూ. 10,000 వరకు పెరు గుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథక ంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బ్జడెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభు త్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుం ది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుం దా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తు న్నారు. తాజా సమాచారం వివరాలు 2లో



**అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు**

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

- ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు నమోదు



## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

- వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక

## నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు..

**/హైదరాబాద్, జనవరి 13:** ఏండ్ల తరబడి నిజామాబాద్ జిల్లా వాసులు కంటున్న కల సాకారమైంది. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో తెలంగాణ వాసులకు ప్రధాని మోదీ సంక్రాంతి కానుక ఇచ్చినట్లయింది. జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా గంగారెడ్డి నియమితులయ్యారు.



మంగళవారం జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరుగనున్నది. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ .. వర్చువల్‌గా జాతీయ పసుపు బోర్డు ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని 2014లో తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి బీఆర్ ఎస్ డిమాండ్ చేస్తున్నది. పలు దఫాలు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

# తిరుమలలో మరో అపశృతి.. లడ్డూ కౌంటర్‌లో ఎగిసిపడ్డ అగ్నికీలలు



**తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానంలో మరో అపశృతి చోటు చేసుకుంది. మొన్న వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే.. మరో ప్రమాదం సంభవించింది.

తిరుమల లడ్డూ ప్రసాదం అందజేసే కౌంటర్ల వద్ద ఉన్నట్టుండి ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ అగ్నిప్రమాద ఘటన 47వ నెంబర్ లడ్డూ కౌంటర్‌లో చోటు చేసుకున్నట్లు టీటీడీ సిబ్బంది ధృవీకరించారు. లడ్డూ టోకెన్లు జారీ చేసి కంప్యూటర్‌కు సంబంధించిన యూపీఎస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. యూపీఎస్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు ఎగిసిపడ్డాయని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో టీటీడీ సిబ్బంది, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.


# అధికారిక లాంఛనాలతో మందా జగన్నాథం అంత్యక్రియలు



**హైదరాబాద్ :** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్‌ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు.వైద్యవృత్తి నుంచి రాజకీయాల్లోకి..జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీ పదవిని త్యాగం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన కుమారుడికి అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మందా జగన్నాథం నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగగా, విజయం వరించలేదు. అయినా కేసీఆర్ వెంటే ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హోదాలో రెండుసార్లు అవకాశం కల్పించారు. మందా జగన్నాథంకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మంద జగన్నాథం మృతితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది.

# మరో చిన్నారికి పాజిటివ్.. భారత్‌లో 18కి చేరిన కేసులు



**హైదరాబాద్ :** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్ హెచ్ఎమ్‌పీవీ చేరాయి.

# మహా కుంభమేళాలో ములాయం సింగ్ విగ్రహం.. సమాజ్‌వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద మహా కుంభమేళా సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కుంభమేళాలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని ప్రతిష్టించడంతో సమాజవాదీ పార్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. ములాయం విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో సాధువులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ములాయం సింగ్ యాదవ్ స్మృతి సేవా సంస్థాన్ సెక్టార్ 16లోని శిబిరంలో ఏర్పాటు చేశారు. రెండు నుంచి మూడు అడుగుల ఎత్తులో ఉన్న ములాయం విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించినట్లు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు మాతా ప్రసాద్ పాండే ఆదివారం తెలిపారు.అయితే ములాయం విగ్రహా ఏర్పాటును అఖిల భారతీయ అఖార పరిషత్ తీవ్రంగా విమర్శించారు. పరిషత్ అధ్యక్షుడు మహంత్ రవీంద్ర పూరి మాట్లాడుతూ.. ములాయం సింగ్ యాదవ్ హిందూ వ్యతిరేకి అని మండిపడ్డారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఆయన పని చేశారని విమర్శలు గుప్పించారు. ములాయం విగ్రహం ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు.. ఆయన యూపీకి సీఎంగా పని చేశారు. కానీ మహా కుంభమేళాలో ములాయం విగ్రహాన్ని ప్రతిష్టించడం సరికాదు. ఈ విగ్రహా ఏర్పాటుతో యూపీలో ఆయన చేసిన అరాచకాలు, అల్లర్లు, మతవిద్వేషాలు గుర్తుకు వచ్చేలా ఉందన్నారు. ఈ దేశ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు ఎస్పీ నేతలు. రామమందిర ఉద్యమంలో ఆయన సహకారం ఏమిటో అందరికీ తెలుసు. ఆయన ఎప్పుడూ హిందూ వ్యతిరేకి, సనాతన ధర్మానికి వ్యతిరేకి, ముస్లింలకు అనుకూలంగా ఉండేవారు అని రవీంద్ర పూరి పేర్కొన్నారు.ములాయం సింగ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేశారు. కేంద్ర మాజీ రక్షణ శాఖ మంత్రిగా కూడా సేవలందించారు. 10 సార్లు ఎమ్మెల్యేగా, ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. మెయిన్‌పురి, అజాంఘర్ నియోజకవర్గాల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

# ఆరేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడి దురాగతం



**అనకాపల్లి :** శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.

అనకాపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో ఐదేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.

పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలిక అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటోంది. శనివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆట పేరుతో తన ఇంట్లోకి తీసుకువెళ్లాడు. ఆ సమయంలో బాలుడి తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు.బాలిక ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనను తల్లికి చెప్పింది. గ్రామపెద్దలు బాలుడి తల్లిదండ్రులను పిలిపించి మందలించడంతోపాటు పోలీసులకు సమాచారమిచ్చారు. విషయం తెలిసిన వెంటనే ఎలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ ఆదివారం గ్రామానికి వెళ్లి బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. నాలుగు నెలల క్రితం అనకాపల్లి జిల్లాలోనే బాలికపై హత్యాచారం జరిగింది. ఈ సంఘటనను ఎవరూ మరచిపోకముందే మరో దురాగతం చోటుచేసుకోవడం సంచలనంగా మారింది. బాలికలు, మహిళలపై అత్యాచారాలు

# ‘కనువిందు - పసందు’... హైదరాబాద్ లో కైట్ స్వీట్ ఫెస్టివల్!

**హైదరాబాద్ :** ఈ సందర్భంగా ఈ ఫెస్టివల్ లో ఉన్న ప్రత్యేకతలు ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్...!విశ్వనగరంగా అభివృద్ధి చెందిన, మరింత చెందుతున్న హైదరాబాద్ లో సంక్రాంతి వేళ అటు కనులకు, ఇటు జిహ్వాకు సంతోషాన్నిచ్చే.. సంక్రాతి సంబరాలను అంబరానికి తీసుకెళ్లే విధంగా ఏడో ఎడిషన్ ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్ జరగనుంది. ఈ సందర్భంగా ఈ ఫెస్టివల్ లో ఉన్న ప్రత్యేకతలు ఏమిటనేది ఇప్పుడు చూద్దామ్...!అవును... ఏడో ఎడిషన్ ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి నుంచి 15వ తేదీ వరకు (భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో) సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో జరగనుంది. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేకతలు హాట్ టాపిక్ గా మారాయి.తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో 16 దేశాల నుంచి సుమారు 47 మంది అంతర్జాతీయ, 14 రాష్ట్రాల నుంచి 60 మంది కైట్ క్లబ్ సభ్యులు గాలిపటాలు ఎగురవేయనున్నారు. సంక్రాంతి సంబరాలను అంబరానికి తీసుకెళ్లే ఈ కార్యక్రమానికి సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు.ఇక స్వీట్ల విషయానికొస్తే... ప్రపంచంలోని సుమారు 10 దేశాలకు, దేశంలోని సుమారు 25కు పైగా రాష్ట్రాలకు చెందిన స్వీట్లతో పాటు తెలంగాణ సంప్రదాయ స్వీట్లకు సంబంధించిన 1000 వరకూ స్టాల్స్ లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా నిర్వహించనున్నారు.ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఫెస్టివల్ కార్యక్రమానికి చెందిన వివరాలు తెలియజేశారు. ఈ ఫెస్టివల్ లో అందరికీ ప్రవేశం ఉచితం అని.. అందరూ ఆహ్వానితులే అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో హైద్రబాద్ లోనే కాకుండా.. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని



గ్రామీణ ప్రాంతాల్లో కూడా వీటిని నిర్వహిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా స్పందించిన పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్... తెలంగాణ విశిష్టతను చాటిచెప్పే ఈ ఉత్సవం దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమం అని అన్నారు.

# జమిలి వస్తే ప్రాంతీయ పార్టీలు బంద్ ?

**హైదరాబాద్ :** అయితే బీజేపీ జమిలి ఎన్నికలు పెదితే ఈ హిస్టరీ కలిగిన ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని అంటున్నారు.దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలన్నది బీజేపీ పట్టుదల. ఆ విషయంలో బీజేపీ ఎక్కడికీ తగ్గదు. అసలు ఒకటి అంటే బీజేపీకి చాలా ఇష్టం. ఒకే దేశం ఒకే పన్ను అని జీఎస్టీని తెచ్చింది ఒకే నేషన్ ఒకే రేషన్ అని మరోటి తెచ్చింది. దేశమంతా ఒక్కటే అనడం వరకూ బాగానే ఉన్నా భారత్ లో భిన్నత్వం ఉంది. అది ఏకత్వం వైపుగా సాగినా ఎవరి భావాలు ఎవరి ఆలోచనలూ వారికి ఉంటాయి.ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ఆలోచనలు. ఆ విధంగా అనేక ప్రాంతీయ పార్టీలు పురుడు పోసుకుని నేటికీ మేటిగా రాజకీయాలల్లో జాతీయ పార్టీల సరిసాటిగా కొనసాగుతున్నాయి. తమిళనాడులో డీఎంకే చరిత్ర ఎంభై ఏళ్ళు ఉంటే అన్నా డీఎంకే చరిత్ర అర్ధ శతాబ్దం ఉంది. ఏపీలో టీడీపీ హిస్టరీ ఫార్టీ ఇయర్స్ దాటేసింది. తెలంగాణాలో గులాబీ పార్టీ పాతికేళ్ల ప్రస్తానానికి చేరువ అవుతోంది. ఏపీలో మరో పార్టీ వైసీపీ పుట్టి దశాబ్దన్నర అవుతోంది. జనసేన పదేళ్ళు పై దాటేసింది.ఇక శివసేనవంటి పార్టీలు చూస్తే షష్టి పూర్తికి దగ్గరలో ఉన్నాయి. కర్ణాటక్లో దేవేగౌడా జేడీఎస్ వంటి వాటికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఎంఐఎం లాంటి పార్టీలు తీసుకున్నా




ఘనమైనవే. మాయావతి మమతా బెనర్జీ పార్టీలు కానీ ఆప్ కానీ శరద్ పవార్ పార్టీ కానీ ఇవన్నీ దేశ రాజకీయాల్లో కీలకంగా ఉంటున్నాయి. ఇక బీహార్ లో నితీష్ కుమార్ జేడీయూ అయితే దశాబ్దాల హిస్టరీ తనదే అంటోంది.ఆర్జేడీ ది మూడున్నర దశాబ్దాల పై మాట. యూపీలో ఎస్పీకీ అంతే హిస్టరీ ఉన్నది.అయితే బీజేపీ జమిలి ఎన్నికలు పెదితే ఈ హిస్టరీ కలిగిన ప్రాంతీయ పార్టీలు అన్నీ కూడా దుకాణాలు బంద్ చేసుకోవాల్సిందే అని అంటున్నారు. సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు అయితే ప్రాంతీయ పార్టీలు ఇప్పటికైనా ఆలోచించి జమిలి బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అంటున్నారు.బీజేపీ ఏదో విధంగా చిన్నా చితకా పార్టీలను మచ్చిక చేసుకుని జమిలి బిల్లుని పార్లమెంట్ లో నెగ్గించుకునే ప్రయత్నంలో ఉందని ఆయన ఆరోపిస్తున్నారు. దాని కోసం 189వ రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన అన్నారు. ఆ దిశగా బీజేపీ ప్రయత్నాలు అయితే గట్టిగా సాగుతున్నాయని అన్నారు.ఒక్కసారి కనుక జమిలి బిల్లుకు ఆమోద ముద్ర పడితే కనుక ప్రాంతీయ పార్టీలకు చెల్లు అని ఆయన హెచ్చరిస్తున్నారు. అందుకే అన్ని పార్టీలు ఒకే త్రాటి మీదకు వచ్చి జమిలి బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే ఏపీలో టీడీపీ వైసీపీ జనసేన జమిలికి జై కొడుతున్నాయని అంటున్నారు.బీఆర్ఎస్ కూడా జమిలి ఎన్నికల విషయంలో బయటకు ఏమీ మాట్లాడడం లేదు, ఆ మౌనం వెనక వ్యూహం ఏమిటో తెలియదు. బీజేపీ అయితే సెలెక్ట్ కమిటీకి బిల్లుని పంపించినా సరైన టైం చూసుకుని బిల్లుని పార్లమెంట్ ముందుకు తెస్తుందని అంటున్నారు. బహుశా అది బడ్జెట్ సెషన్ లో కావచ్చు అని అంటున్నారు. అదే జరిగితే మాత్రం బీజేపీ జమిలి ఆమోదం పొందడం ఖాయం. అపుడు ప్రాంతీయ పార్టీలకు ఉనికి దెబ్బ తింటుందా ఏమో. ఇప్పటి నుంచే ఆలోచించుకోవాలేమో.

# మరీ అంత అహంకారమా... స్టాలిన్ మీద ఫైర్

**హైదరాబాద్ :** ఇది జరిగి నాలుగైదు రోజులు పై దాటింది. ఇపుడు రాజ్ భవన్ నుంచి గవర్నర్ ఆర్ ఎన్ రవి కౌంటర్ ఇచ్చారు. రాజ్యాగం అంటే ఎవరు ఏమిటి అంటే రాష్ట్రపతిని గవర్నర్ ని చూపిస్తారు. వారు నడిచే రాజ్యాంగం అని చెబుతారు. సజీవ రాజ్యాంగం అని కూడా అంటారు. అయితే ఒక గవర్నర్ కి ముఖ్యమంత్రికి మధ్య పొరపొచ్చాలు వచ్చి అవి హద్దులు దాటేసి మరింతగా పెరిగి పెచ్చరిల్లితే ఏమవుతుంది అంటే తమిళనాడు వైపే అంతా చూడాలని అంటున్నారు.తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్ రవికి స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య డైలాగ్ వార్ సాగుతొంది. ముఖ్యమంత్రి గవర్నర్ ని విమర్శించారు. ఆయనవి పిల్ల చేష్టలు అన్నారు. ఆయనకు తమిళనాడు అభివృద్ధి అయితే అసలు జీర్ణం కావడంలేదు అన్నారు. ఆయన తమిళ సభను అవమానించారని కూడా హాట్ కామెంట్స్ చేశారు.ఇది జరిగి నాలుగైదు రోజులు పై దాటింది. ఇపుడు రాజ్ భవన్ నుంచి గవర్నర్ ఆర్ ఎన్ రవి కౌంటర్ ఇచ్చారు. అంత అహంకారమేంటి అని డైరెక్ట్ గా సీఎం స్టాలిన్ ని ప్రశ్నించారు. తాను చెప్పినది ఏంటి స్టాలిన్ విమర్శిస్తున్నది ఏంటి అని ఆయన మండిపడ్డారు.ఒక



అసెంబ్లీలో జాతీయ గీతాన్ని గౌరవించాలని తాను చెప్పాను అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విధులు పాటించాలని తాను చెబితే అది తప్పు అని అసంబద్ధమని డీఎంకే నేతలు అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా తానవి చిన్న పిల్లల చేష్టలు మాట్లాడడమేంటి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు.భారత దేశం కంటే సర్వోన్నతమైనది వేరేది లేదు అని ఆయన గుర్తు చేశారు.

అంతే కాదు రాజ్యాంగమే అత్యున్నతమైనది అదే గట్టి విశ్వాసం అన్నారు. దానిని గ్రహించకుండా భారత్ ను ఓ దేశంగా గుర్తించని రీతిలో దేశ రాజ్యాంగాన్ని కూడా అగౌరవపరుస్తున్నారంటూ స్టాలిన్ పై విమర్శనాస్త్రాలు గవర్నర్ ఘాటు విమర్శలు చేశారు.

మరీ అంత అహంకారం పనికిరాదు అని చురకలు అంటించారు. కొత్త ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీని సమావేశపరచినపుడు గవర్నర్ రవి ప్రసంగించకుండా వెళ్ళిపోయారు సభను అవమానపరచారు అని డీఎంకే అంటోంది. అలా కాదు రాజ్యాంగాన్నే గౌరవించడం లేదని గవర్నర్ కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు.దీనిని చూసిన మీదట ఈ మాటల మంటలు చల్లారేవి అయితే కావు అనే అంటున్నారు.

ఈ విషయంలో ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు అనే దాని కంటే రెండు అత్యున్నత పదవులలో ఉన్న వారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఉన్నత స్థానాలలో కొలువు తీరిన వారి మధ్య ఈ రకమైన విభేదాలు రావడం వాంఛనీయం కాదనే అంటున్నారు. మరి దీనిని ఎండ్ కార్డు పడుతుందా లేక కంటిన్యూ అవుతుందా అంటే రెండవదే నిజమని అంటున్న వారే ఎక్కువగా ఉన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు,బండారి లక్ష్మారెడ్డి**





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్** హైదరాబాద్ గచ్చిబౌలిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్**

మేడ్చల్ ఉప్పల్ నియోజ కవర్గం మల్లాపూర్ జిహెచ్ఎంసి గ్రౌండ్లో ఘనంగా భోగి పండుగను పురస్కరించుకునీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాసులతో కలిసి గాలిపటాలు ఎగరవేశారు. అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, పతంగులను ఎగిరే వేసేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెడ్ షీట్స్ పంపిణీ



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా ఫాస్ట్ గవర్నర్ బాలయ్య డొనేట్ చేసిన 20 బెడ్ షీట్స్ నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ స్థాపించిన లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఉందని, వారు చూపిన మార్గంలోనే నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలికాలంలో అవస్థ పడుతున్నటువంటి పేదలకు బెడ్ షీట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, కందిబండ శ్రీనివాసరావు, నీలా శ్రీను, బోనగిరి అంజయ్య , రాచకొండ శ్రీనివాసరావు,పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శీను, చిత్రం విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, మూలగుండ్ల. వెంకట్ రెడ్డి, పాశం లుకాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరేడుచర్ల యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నేరేడు చర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**

స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా పాత నేరేడుచర్ల యూత్ తరపున రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 54 మంది రక్తదాతలు తలసేమియాతో బాధపడే చిన్న పిల్లలకు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారని క్యాంప్ ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి రక్తదాతలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, దొండపాటి అప్పిరెడ్డి కొణతం చినవెంకటరెడ్డి సంకలమద్ది సత్యనారాయణరెడ్డి , కొణతం నాగిరెడ్డి గారు, బాల వెంకటేశ్వర్లు కొదమగుండ్ల సరిత , తాళ్ల నరేందర్ రెడ్డి , చిలక రాజు శ్రీనివాస్ , సరికొప్పుల నాగేశ్వరరావు , వాస కరుణాకర్ ,పల్లయ్య హుస్సేన్ రవీందర్ రెడ్డి , క్యాంపు ఆర్గనైజింగ్ టీం ఎడవల్లి సైదిరెడ్డి కొణతం కిరణ్ రెడ్డి, చిలకరాజు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన సంఘసేవకుడు అయిత పరంజ్యోతి



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జనవరి 13,**

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికులకు, వృద్ధులకు , యాచకులకు , సంక్రాంతి సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతు చలికాలం చలి ఎక్కువ ఉండడంవల్ల, పట్టణ కేంద్రంలో యాచకులు రోడ్ల పైన పండుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని దీని ఉద్దేశంతోనే ఈరోజు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా అయిత పరంజ్యోతి సపాయి కార్మికులకు, వృద్ధులకు, యాచకులకు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, చేగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాముల,(స్టాలిన్) నర్సింలు, వంజరి శ్రీను,గొల్ల సత్తయ్య, ఎనిగందుల వెంకటి పుట్ట మహేష్, సాయిబాబా, సుధాకర్, కార్తీక్, పి హెచ్ సి రాజేష్ శ్రీహాస్, పంచాయతీ సపాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం మల్లేశం యాదవ్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..**

విశ్వనాథపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గొడుగు కనకవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోడెల మల్లేశం ఆ కుటుంబానికి ఆదివారం రోజు 50 కిలోల బియ్యం సహాయం గా అందించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనకవ్వ మృతి దురదృష్టకం అంటూ దీనివల్ల కుటుంభం చాలా నష్టపోయింది అని ఇందుకుగాను మా బిఆరెస్ పార్టీ ద్వారాగాని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గాని ఈ కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాలు తప్పకుండ ఇప్పించే ప్రయత్నం చేస్తానన్నారు.

# గూడ మల్లారెడ్డి తృతీయ వర్ధంతి స్మారక ముగ్గుల పోటీలు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్**

వెలికట్ట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ గూడ మల్లారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా సంక్రాతి పండగ పురస్కరించుకునిసోమవారం వెలికట్ట గ్రామం లో మల్లారెడ్డి భార్య గూడ సరోజనమ్మ నేతృత్వంలో గూడ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెలికట్ట గ్రామ ఆడపడుచుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి 20 గ్రాముల వెండి,రెండవ బహుమతి10 గ్రాముల వెండి మూడవ బహుమతి 5 గ్రాముల వెండితో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆర్గనైజర్లు విద్యగిరి ప్రభాకర్, దొబ్బ రాజు గ్రామ పెద్దల చేతులమీదుగాబహుమతులు అందించారు.అనంతరం డీలర్ బాపూరావు, నాంపల్లి యాదగిరి లు మాట్లాడుతూ స్వర్గీయ గూడా మల్లారెడ్డి ఒక ఉపాధ్యాయునిగానే కాకుండా మిమిక్రిచాలా బాగా చేసేవాడని, గ్రామస్థుల ఆపద సమయాల్లో ఆదుకుంటూ గ్రామానికి ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేసుకున్నారు.

# శ్రీ గోదా రంగనాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ పోచారం**

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా మేడ్చల్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ లోని శ్రీ గోదా సామెత రంగనాయక స్వామి ఆలయంలో జరిగిన స్వామి వారి కల్యాణమహోత్సవ కార్యక్రమనికి సతి సామెతముగా హాజరై స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# V99 న్యూస్ చానల్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన వజ్రేశ్ యాదవ్

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కారింగుల శంకర్ గౌడ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లోని %ఎ%99 న్యూస్ చానల్ నూతన క్యాలెండర్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, ఐక్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ లో హఠయోగ ఆశ్రమ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించవలసిందిగా ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు పడకండి శంకరాచారి వజ్రెష్ యాదవ్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. మన భారతీయ సనాతన యోగవిద్యను చిన్న పెద్ద అనే వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట సేపు సాధన చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడమే కాకుండా



మంచి క్రమశిక్షణ కలబడుతుందని, దీర్ఘకాలిక రోగాలతో పాటు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా సాధకుని చుట్టూ ఒక రక్షణ వలయం ఏర్పడుతుందన్నారు. మా ఆశ్రమం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా యోగ విద్యను అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘం కాప్రా మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు చారి, హఠ యోగ ఆశ్రమ ఉపాధ్యక్షులు ఆకుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బొల్ల పద్మారావు ముదిరాజ్, కార్యదర్శి నాగపురి మహేష్, సహాయ కోశాధికారి మార్గం సంతోష్, ముఖ్య సలహాదారులు మేకల హరీష్ రెడ్డి, డీ ఎస్ ఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ రజక, జవహర్ నగర్ యూత్ ప్రెసిడెంట్ మామిడిపల్లి పరమేష్ చారి, కార్యదర్శి మద్నగారం అర్జున్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి పాల్గొన్నారు.

# ముంబైలో తెలుగు వారి మకర సంక్రాంతి వేడుకలు



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ 13 జనవరి**ముంబైలోని సాకినాక లో సత్య నగర్ లోని శ్రీమాతా పోచమ్మ గుడి ముందర మకర సంక్రాంతి శుభ సందర్భంగా పోచమ్మ గుడి కార్య వర్గ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించారు మరియు మహిళలు చిన్నపిల్లలు వచ్చి రంగులతో ముచ్చటగా మంచి మంచి ముగ్గులు వేశారు. ముగ్గులు వేసిన మహిళలకు పోచమ్మ గుడి కార్య వర్గ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. అమ్మవారి దర్శనంకు వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలు అందించారు అనంతరం గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు అనంతరం కొత్త సంవత్సరము క్యాలెండర్లు కూడా పంపిణీ చేయడం జరిగినది

ముగ్గుల పోటీల్ల బిట్ల ప్రమీల, గుజ్జు హైమామతి,గజ్జల్లి జ్యోతి, యన్నం లావణ్య, గాలి పెల్లి లావణ్య, రాజుల సరిత, శ్రీగాది స్వాతి, వాసాల పుష్ప, కుందన అలసవ్వ,గజ్జెల్లి సంధ్య, కొంక హరిణి మరియు ఇతర మహిళలు అదేవిధంగా పోచమ్మ గుడి సభ్యులు అందరూ పాల్గొన్నారు

# జహీరాబాద్:- ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: ప్రకాష్ రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సంగారెడ్డి జిల్లా** రితిన్స్ అకాడమీ తరపున బోగి/సంక్రాంతి/కనుమ పండుగను పురస్కారించుకొని సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి రితిన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారుఈ పండుగ పర్వదిన వేళ ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అంగరంగ వైభవంగా జీవనము గడపాలని అకాంక్షించారు.



# హెచ్.ఎం.టీవీ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్,**
**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** నమ్మిన సిద్ధాంతం కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తున్న ఏకైక ఛానల్ హెచ్.ఎం.టీవీ అని, రాజకీయాలకతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నదని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. 2025 హెచ్.ఎం .టివి ఛానల్ క్యాలెండర్ను బోడుప్పల్లోని వజ్రేష్ యాదవ్ నివాసంలో అల్వాల్ రిపోర్టర్ పురందరు యాదవ్ తో కలిసి ఆదివారంఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సమస్యలపై నిత్యం స్పందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తుందన్నారు. పోటీ ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజల అభిమానాన్ని చురగొన్న ఏకైక ఛానల్ హెచ్.ఎం.టీవీ. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు కరింగుల శంకర్ గౌడ్, కన్నెబోయిన రాజు యాదవ్, నాయకం భాస్కర్, గజ్వేల్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ హాస్పిటల్ వారి మెగా హెల్త్ క్యాంప్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేటలో కలనీ లో శ్రీ బాలాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్నా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ వారు అందిస్తున్నట్టు సేవలను ప్రతిఒక్కరు వినియోగించుకొని మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మల్లేష్ , కొమురయ్య, శీను, రాజు, శ్రీదేవి తదితరు పాల్గొన్నారు..

## సిసి కెమెరాలను ప్రారంభించిన వజ్రేష్ యాదవ్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ బోడుప్పల్**

మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారితో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,నేరాలను కట్టడి చేయవచ్చున్నారు.సీసీటీవీ కెమెరాలతో మరింత భద్రత ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రాములు,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి,కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం బోగి/సంక్రాంతి/కనుమ పండుగను పురస్కారించుకొని ఖమ్మం జిల్లా ప్రజలందరికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ పర్వదిన వేళ ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అంగరంగ వైభవంగా జీవనము గడపాలని అకాంక్షించారు.

## ప్రజలందరూ సామాజిక సమరసత అలవర్చుకోవాలి

### మండల ఉత్సవ సమితి అధ్యక్షులు జగన్మోహన్ రావు



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 13 జనవరి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో స్వామి వివేకానంద సేవా సమితి ఇల్లంతకుంట గ్రామ అధ్యక్షులు మామిడి పర్శరాం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి ముఖ్యఅతిథి జగన్మోహన్ రావు పూలమాల వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ కులాలు మతాలు భేదం లేకుండా సామాజిక సమరసతను అలవర్చుకోవాలని అన్నారు. ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత కావాలని వివేకానంద కోరుకున్నారు అన్నారు. క్రమశిక్షణ గల యువత దేశానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్ల రామకిషన్,ఒగ్గు నర్సయ్య, కూనుబోయిన బాలరాజు, బత్తిని అంజన్న,తాటిపల్లి మహేష్,మామిడి రాజు,ఏగుర్ల శ్రీనివాస్,కాసుపాక కిషన్,బొల్లం ధనంజయ్ భూమళ్ళ అనిల్, శ్రీను, సంతోష్ ,వినయ్,కార్తీక్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగెల్లి క్రికెట్ టోర్నమెంట్ టైటాన్ టైగర్స్ టీం కి రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్ స్పాన్సర్...



**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్**

ఉగెల్లి క్రికెట్ టోర్నమెంట్ కి రితిన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ స్పాన్సర్ చేసి ముఖ్య అతిథిగా పాల్గొని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రైజ్ ఇవ్వడం జరిగింది.డైరక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అందరూ కలిసి మెలిసి ఆడి మీలో ఉన్నా ప్రతిభను కనపర్చాలి అన్నారు.ఇట్టి కార్యక్రమం లో ఉగెల్లి గ్రామ పెద్దలు మరియు టైటాన్ టైగర్స్ టీం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడి దురాగతం



**అనకాపల్లి** :శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.

అనకాపల్లి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో ఐదేళ్ల బాలికపై 14 ఏళ్ల బాలుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. శనివారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ దురాఘతం ఆదివారం వెలుగులోకి వచ్చింది.

పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలిక అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటోంది. శనివారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆట పేరుతో తన ఇంట్లోకి తీసుకువెళ్లాడు. ఆ సమయంలో బాలుడి తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు.బాలిక ఇంటికి వెళ్లి జరిగిన సంఘటనను తల్లికి చెప్పింది. గ్రామపెద్దలు బాలుడి తల్లిదండ్రులను పిలిపించి మందలించడంతోపాటు పోలీసులకు సమాచారమిచ్చారు. విషయం తెలిసిన వెంటనే ఎలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పరవాడ డీఎస్పీ సత్యనారాయణ ఆదివారం గ్రామానికి వెళ్లి బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. నాలుగు నెలల క్రితం అనకాపల్లి జిల్లాలోనే బాలికపై హత్యాచారం జరిగింది. ఈ సంఘటనను ఎవరూ మరచిపోకముందే మరో దురాగతం చోటుచేసుకోవడం సంచలనంగా మారింది. బాలికలు, మహిళలపై అత్యాచారాలు

## శాత్రాజుపల్లి గ్రామాన్ని తిరిగి గ్రామపంచాయతీగా మార్చండి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామస్తుల వినతి



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 13 ,జనవరి**

వేములవాడ మున్సిపల్ లో విలీనమైన శాత్రాజుపల్లి గ్రామాన్ని గతంలో (2019)లో గ్రామ సభ, పాలక వర్గం తీర్మాణం ముందు చూపు లేకుండా బలవంతంగా ఏకపక్ష నిర్ణయంతో వేములవాడ మున్సిపల్ లో శాత్రాజుపల్లి గ్రామాన్ని విలీనం చేశారని, విలీనాన్ని వెంటనే రద్దుపరిచి తిరిగి గ్రామపంచాయతీగా మార్చాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామస్తులమంతా గతంలో విలీనాన్ని తప్పుపడుతూ హైకోర్టు ను ఆశ్రయించిన ఫలితం లేకుండాపోయిందని, వీలినమైనప్పటి నుండి గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, అలాగే గ్రామంలో ప్రధానంగా బహుజనులందరూ కూలి పని చేసుకొని, జీవించే కుటుంబాలకు ఎలాంటి ఉపాది (ఉపాది హామి పథకం) లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇంటి పన్ను, నల్లా పన్ను, రిజిస్ట్రేషన్ పన్నులు, ఇంటి నిర్మాణ అనుమతులు తదితర గ్రామ ప్రజలపై అధిక ఆర్థిక భారం పడుతుందని, వేములవాడ మున్సిపల్ శాత్రాజుపల్లికి దూరంగా ఉండటం వలన ఏ చిన్న పనికైన వేములవాడకు రావడం ప్రజలకు భారంగా మారిందని, 2023 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో శాత్రాజుపల్లి గ్రామానికి వచ్చినప్పుడు బస్టాండు ఆవరణలో మీరు మాట్లాడి నేను గెలిచిన తరువాత మీ గ్రామాన్ని తిరిగి గ్రామ పంచాయితిగా ఏర్పాటు చేసిస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆది శ్రీనివాస్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడిసె సదానందం, గుడిసె మనోజ్ కుమార్, తదితరులున్నారు.

## మీకోసం కార్యక్రమంలో భాగంగా సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,13,జనవరి** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో మీకోసం కార్యక్రమానికి హాజరైన ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ.

ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ...ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని ప్రజలను కోరారు.వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఘన సన్మానంవిజయకుమార్




**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్,** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండపాక నివాసి కొమ్ము విజయకుమార్ చిన్నకోడూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మీస మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఇందిరమ్మ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని నిజమైన హీరోలకే అందేలా చూస్తామని అన్నారు, అంతేకాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. ప్రభుత్వం అందించే పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనహర్యులకు ఇవ్వకుండా నిజమైన అర్యులకే పథకాలు అందేలా చూడాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, సెక్రెటరీ కొరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు యూసఫ్, కోలాన్ గణేష్, నాయకులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రాజ వర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, శేషు, నాగరాజు, మల్లేశం, రాకేష్, రాజు, దేవరాయ శేఖర్, నక్కరాజు, భాస్కర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన రెడ్డి వారి గురువారెడ్డి




**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం.**

ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన విచ్చేసిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయం నందు రన్వే వద్ద నాయకులతో కలిసి స్వాగతం పలికి శ్రీకాళహస్తి ఈశ్వర శేష వస్త్రాలతో సత్కరించి న రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. కుప్పం పర్యటన నిమిత్తం విచ్చేసిన చంద్రబాబు నాయుడుకి ఘనంగా స్వాగతం పలికిన పలువురు టిడిపి నాయకులు అదేవిధంగా కూటమి నాయకులు రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా కుప్పంలో సాధారణ ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన చంద్రబాబు నాయుడు ఇలాంటి సంక్రాంతి పండుగలు ఎన్నో చేసుకోవాలని ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు..

## బస్సులు ఆపాలి - ఎంపీ సురేష్ శెట్కర్



**మన ప్రజా ప్రతినిధి ఆందోల్ నియోజకవర్గం రిపోర్టర్ రాజ్ కుమార్ జనవరి 13/**

ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లాదుర్గం మండలం లోని ముస్లాపూర్ చౌరస్తాలో బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బస్టాప్ లో ఆపకుండా నేరుగా తీసుకెళ్లడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సు కోసం ఎదురు చూసి చూసి వచ్చిన బస్సు ముస్లాపూర్ చౌరస్తాలో ఆపకపోవడంతో ప్రయాణికులు వెన్ను తిరుగుతున్నారు. ముస్లాపూర్ చౌరస్తా లో ఇతర ప్రాంతాల నుండి సుమారు రోజుకు 6000 పై ప్రయాణికులు బస్సుల కోసం చౌరస్తాలో ఎదురుచూస్తారు. బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యంతో నేషనల్ హైవే 161వ జాతీయ రహదారిపై నుండి బస్సులు వెళ్లడంతో, బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతున్నారు. పలుమార్లు ప్రయాణికులు డ్రైవర్లకు ఆర్టీసీ బస్సు సర్వీస్ రోడ్డు నుండి ప్రయాణం చేయాలని చెప్పినా వారు వినిపించకుండా కొందరి ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో హైవే పైనుంచి తీసుకెళ్తున్నట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. సోమవారం ముస్లాపూర్ ఫంక్షన్ హాల్ దేవ భూషణం జహీరాబాద్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఎంపీ సురేష్ షట్కార్ ఆర్టీసీ డిఎం కు ఫోన్ చేసి బస్సులు ఆపాలి చెప్పడం జరిగింది .అల్లాదుర్గం మండలం మీదుగా వెళుతున్న ఆర్టీసీ డ్రైవర్ల ఉన్న సమస్యలు ఎంపీ సురేష్ గారు మాట్లాడారు.